# స్పందన


పాలగిరి వేణు

"కవర్ పేజీ అయిపోయిందా రాఘవా??"

'అయిపోయిందండీ...! ఇంకో పావు గంటలో యిచ్చేస్తానండీ!"

'ఏంటోనయ్యా! మీ అందరికీ బద్ధకం పెరిగిపోయింది...కుర్రాళ్ళు...వృద్ధిలోనికి రావాల్సినవాళ్ళు
కిలా తయారవుతున్నారో తెలియడంలేదు..."

బ్బే ఏం లేదండి? తప్పక పావు గంటలో
నండీ?" ఎంతో వినయంగా చెప్పాడు రాఘవ...



"సరే ...రాఘవా! ఒక్క నిముషం...ఈ రెండు కధలకు బొమ్మలేసి పెట్టండి...'మంత్లీ'లో రావాలి..." అంటూ స్క్రిప్ట్ ని అందించాను...

రాఘవ వాటిని తీసుకుని తన 'డెన్' కు వెళ్ళిపోయాడు.

ఏంటో! తలంతా బరువుగా వుంది...కళ్ళు మంటలు పెట్టేస్తున్నాయి. నిస్త్రాణగా కళ్ళు మూసుకున్నాను

ఫోను మోగింది..

అందుకున్నాను... ఓ రచయితనుండి...ఓ పది రోజుల క్రిందట కధను పంపాడట...

అంగీకరించారో లేదో చెప్పమని, అంగీకరించివుంటే ఏ 'యిస్యూ' లో వస్తుందో.." అడుగుతున్నాడు...

"కనీసం కధను చదవటానికి రెండు నెలలపైనే పదుతుందని, కధ బావుంటే తప్పక వేసుకుంటామని, వేసుకునేముందు తప్పక తెలియచేస్తామని, అంతవరకు కంగారు పడకూడదని ఓ సలహా యిస్తూ ఫోను పెట్టేసాను.... రోజుకు యిలాంటి ఫోన్లు ఎన్నో ..ఎవరి ఆదుర్దా వారిది మరి.. అయినా మన సహనానికి పరీక్ష పెడితే మాత్రం విసుగు, కోపం తప్పకుండా వస్తాయి...

టేబిల్ మీదున్న 'ఫైల్'ను అందుకున్నాను... ఆ 'ఫైల్లో' కధలున్నాయి...అవి చదవాలి. మా పత్రిక జన్మదిన సంచిక సందర్భంగా పోటీకై కధలను ఆహ్వానించడం జరిగింది...

ఎనిమిది వేలకు పైగా కధలొచ్చాయి... మా 'సబ్ ఎడిటర్లు జడ్జీలు వాటిని చదివి, ఏభై కధల దాకా ఎన్నిక చేసి నాకు పంపించారు...వాటిలో నేను ఆరు కధలను ఎన్నుకోవాలి మరి...కధకు తగ్గట్టు బహుమతి నివ్వాలి...జన్మ దిన సంచిక రావటానికి ఇంకో పదిరోజులుంది...ఈ రోజు సాయంకాలానికల్లా 'ఫైనలైజ్' చెయ్యాలి. అందుకే హడావిడిగా వుంది వాతావరణం...

"నమస్కారం సార్!" అంటూ ఓ వర్ధమాన రచయిత్రి ప్రవేశించింది....

"రండి..రండి.. అంతా కులాసాయేగా!..."

"కులాసేయేనండీ?" అంటూ చిరునవ్వులు ఒలకపోస్తూ నాకెదురుగా కూచుంది...

"ఏంటి సంగతులు?" అంటూ చాలా క్యాజువల్ గా అడిగాను.

"సీతాఫల్ మండీ"లో మావాళ్ళున్నారండీ... చూదామని వచ్చాను. వచ్చాను కదా? దారిలో మీరు ఎలాగున్నారు! ఓ సారి కల్సి పోదామని వచ్చానండీ?"

కధలున్న 'ఫైల్'ను మూసాను... 'సైడ్ రాక్'లో వుంచాను.

"మీకు మూణెల్ల క్రితం రెండ కధలు పంపానండీ?..." అంటూ ఎంతో మెల్లగా , నసుగుతోంది...

"పది రోజులు టైమివ్వరా..? చూశారా ఆ కట్టలన్నీ యింకా చూడాల్సిన కధలు..."

ఆమె వెళ్లిపోతే బావుణ్ణు...

"ఏమండీ?....ఆ శీర్షిక ఎవరు రాస్తున్నారండీ? చాలా బావుంది.."

"మహ తల్లీ? ఇంకోసారి రాకూడదూ? తీరిగ్గా మాట్లాడుకోవచ్చు.." ఒక్క మహాతల్లి మాట తప్ప మిగతావి నోటి నుండి వూడిపడలేదు...

"మహ తల్లి గారండీ? ఆమె ఎవరండీ?"

నాకు కోపం ఎగదన్నుకు వస్తోంది... సహనానికి పరీక్ష...

ఇంతలో మధుమూర్తి గారు రావటం.. ఆయనతో పాటు ఒక స్నేహితుడు కూడాను...

నా ఎదురుగా రెండే కుర్చీలు...

"మరయితే వస్తానండీ?" అంటూ ఆ రచయిత్రి కుర్చీలోంచి లేచింది...

"మంచిదండీ?"

మరోసారి నమస్కారం తగలేసి శలవు తీసుకుంది ఆ జిడ్డుతల్లి....

మధుమూర్తిగారు 'సీరియల్' గురించి 'డిస్కస్' చేయడానికి వచ్చాడు.

నా పరిస్థితి గురించి తెలిపి, ఓ వారం రోజులయ్యాక తాపీగా కూచుందామన్నాను....

అలాగేనన్నాడు మధుమూర్తి... పోతూ పోతూ ఓ నాలుగు కాపీలు కాంప్లిమెంటరీగా తీసుకెళ్లాడు...ఇదో నష్టం..

పోనీద్దూ...? ఇంకెవ్వరూ 'డిస్టర్బ్' చేయకుండా వుంటే బావుణ్ణు....

'బాయ్'ను పిలిచి ఓ అనాల్జిన్, స్ట్రాంగ్ కాఫీ పట్రమ్మన్నాను. బాగా తలనొప్పి, నీరసంగా వుంది..జన్మదిన సంచిక అవుతూనే ఎక్కడికైనా ప్రశాంతంగా వుండే చోటు కెళ్ళి ఓ యిరవై నాలుగ్గంటలు పూర్తిగా, తృప్తిగా నిద్రపోవాలని వుంది...ఏమిటో! ఈ వుద్యోగానికి లంకెపడ్డ యా జన్మకు విశ్రాంతి



ఇంకాహాయిగా

వెన్నెలలో డాబామీద కూర్చున్నారు సంగీత రావు, సంగీత.

"నిజం చెప్పవే; నేను గానం చేస్తుంటే హాయిగా వుంటుంది కదూ?" అన్నాడు సంగీతరావు.

"వుంటుంది కానీ..."అంది సంగీత నసుగుతూ.

"కానీ ఏమిటి?..."

"గానం చెయ్యకుండా వుంటే ఇంకా హాయిగా వుంటుంది" అంది సంగీత.

—ఎస్. శివరామ ప్రసాద్
(రాజమండ్రి)

## కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన పాలగిరి వేణు స్వపరిచయం




ప్రస్తుతము ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఫెర్టిలైజర్ సిటీలో అక్కౌంట్సు ఆఫీసరుగా వుద్యోగం...

ఏభై పైగా కథల్ని రాశాను... ఆంధ్రభూమి కథల పోటీల్లో బహుమతి రావడం రెండోసారి...

కిందటేడు ఆంధ్రపత్రిక దీపావళి కథల పోటీ లో మొదటి బహుమతి వచ్చింది... మా శ్రీమతి ఊర్మిళ నా రచనా వ్యాసంగానికి వెన్నెముక...

పిల్లలు శ్రీకాంత్, వంశీ, శరత్ లు...

నా కథకు బహుమతినిచ్చి ప్రోత్సహిస్తున్న ఆంధ్రభూమి సంపాదకులకు నేనెప్పుడూ కృతజ్ఞుణ్ణే...



నిద్రకు

...సంగీత విద్వాన్ విచారరావు
...టి ప్రక్కతను వచ్చి వీణ అడిగి
... కెళ్ళాడు.
... మరోసారి వచ్చి మృదంగం
...డిగి తీసికెళ్ళాడు. మరో మారు
...చ్చి ఇంకో వాద్యం అడిగి
...కెళ్ళాడు.

“ఈ రోజు మీ ఇంట్లో ఏమైన శుభకార్యమా?’ అడిగాడు విచారరావు.

“అదేం లేదు, ఈ రోజు త్వరగా నిద్ర పోదామని” అన్నాడతను.

—ఆర్. హనుమాన్ (ఖమ్మం)

...ము...నిద్ర కూడా
...వైపోయింది...
...మ శ్రీ ‘ ఫైలు ’
...దుకున్నాను..ఓ కథను
...ల్లోంచి బయటకు
...ను... పేరున్న రచయిత్రే...కథ
...వడం మొదలుపెట్టాను...శైలి
...వున్నా వస్తు విషయంలో అంటే
...ర్సినదేదో చెప్పలేక తికమక
...పోయి, మనల్ని గంద్రగోళంలో
...స్తుంది...అయినా మామూలు
...చురణకు స్వీకరించాను...
...డో కథ
...దుకున్నాను...మొదట్లోనే
...ు ‘టైటిల్’ బాగా
...ంది...‘కన్నీటి విలువ
రచయిత్రి దీప..
...మో నాకు తెలియుదు కాని ఈ
...యిత్రి కథలంటే చాలా
...ం...మంచి ‘స్పార్క్’గా వుంటు
... ముత్యాల్లా అక్షరాలు రచన
...తో శుభ్రంగా వుంటు
...కథ చదివాను...సామాజిక
... అంటూ పిచ్చి రంగు
...ముకుండ, ప్రస్తుత పరిస్థితుల్లో
...రుద్యోగి జీవిత పథాన్ని
... హృద్యమంగా
...కరించింది.. గుండెలు పిండే
...శంలో, హృదయ
...రకంగా కథను
...ంచింది...ఏదో బహుమతి
...యించుకున్నాను... కథను తీసి

‘సైడ్‌రాక్’ ‘ట్రే’లో వుంచాను.

దీప ఎవరో! ఏమో!! కథలు చాల బావుంటాయి... వ్యాసాలు కూడా రాస్తుంది..జనరంజకంగా వుంటాయి.

ఓ సంవత్సరం క్రితం‘వనితల ప్రత్యేక సంచిక’కై ఓ వ్యాసం రాసి పంపింది... ఆ వ్యాసంలో ఎన్నో సమస్యలు చూపించడమే కాకుండా వాటికి పరిష్కారాలు కూడా సూచించింది.... నేను ప్రచురించాను. వ్యాసం బావుందంటూ ఎన్నో ఉత్తరలు వాచ్చాయి. ఆ వ్యాసం వల్ల మా పత్రిక ‘యిమేజ్’ కూడా పెరిగినట్లయింది.

అడపా తడపా కథలు, పంపుతోంది దీప...ప్రతీ కథ ఓ జీవిత సత్యం...స్పందన కల్గించే అనుభవం...చాలా చక్కగా అల్లుతుంది కథనం...వాక్యంలో భావ పటిష్టత ...పరిణితి పొందిన చిత్రీకరణ...ఈ అమ్మాయికి మంచి ప్రోత్సాహం యిస్తే, రెండేళ్లలో ప్రఖ్యాత రచయిత్రి అవుతుంది...పేరు ప్రతిష్టలతోబాటు తనకో వర్గం అంటూ సృష్టించుకుంటుంది. అందుకనే ఆమె కథలన్నీ ప్రచురించాను... పాఠకుల నుండి ఎన్నో వుత్తరాలు వచ్చాయి. ఆమె కథల్నే పొగుడుతూ; ఆమె చిరునామా కావాలని కూడారాశారు. ఆ వుత్తరాలన్నీ ఒక కవర్లో వుంచి ఆమె అడ్రసుకు పంపాను...ఆమె నుండి నాకు ఎలాంటి ‘రెస్పాన్సు’ రాలేదు. మనిషి అహంభావి అయ్యుండాలి ...లేకపోతే నాకు ఎందుకు కృతజ్ఞతలు తెలపదు! మరీ ‘పర్సనల్’ గా ఆమె గురించి ఆలోచిస్తున్నానేమో! ఎందుకో ఆమెని ఓసారి చూడాలనిపించింది.

నగరం చుట్టు ప్రక్కలున్న పట్టణాలనుండి ఎంతో మంది రచయితలు, రచయిత్రులు, వచ్చి నన్ను కలుస్తూంటూనే వుంటారు..తమ రచనలు గురించి చర్చిస్తారు. సలహాలను తీసుకుంటారు. చాలామంది నా కాలాన్ని వ్యర్థ పరచడమే తమ ధ్యేయంగా భావించి, గంటల తరబడి చర్చిస్తూ నా మెదడును కాల్చుకు తింటారు... దీప మాత్రం మా ఆఫీసుకు వచ్చి నన్ను కల్సింది లేదు..యిదే వూళ్ళో వున్నా...? అందుకేనేమో ఆమెను తప్పక చూడాలనే కోరిక ఎక్కువయింది నాలో...

మాత్ర వేసుకున్నాను...వేడి కాఫీ తాగాను..తలనొప్పి కొద్దిగా నెమ్మదించింది. మిగతా కథలన్నీ ఓ రెండు గంటల్లో పూర్తిగా చూశాను. ఓ పది కథలు తప్ప మిగతావన్నీ సామాన్యంగా వున్నాయి.

ఏ ఒక్కరూ తమ భావాల్ని స్పష్టంగా తెలియ జేయక పోయారు... కొద్ది మందికి శైలి బావుంది... కథనంలో తప్పుడు నడకలు...; విషయం బావుండే శైలిలో కుప్పిగంతులు...

శ్రీహరిని పిలిపించాను... పది కథలు ముందుంచాను... కొంత మానసికంగా తంటాలు పడ్డ తర్వాత ఓ ఐదు కథల్ని బయటకు లాగాడు... నేను ఎన్నిక చేసిన ‘కన్నీటి విలువ’ కథను శ్రీహరికి యిచ్చాను... ఆద్యంతము చదివి, తనైతే ఈ కథకు మొదటి బహుమతి యిస్తానని కథనం చక్కగా వుందని చెప్పాడు...

దీప కథ “కన్నీటి విలువ” కు మొదటి బహుమతి యివ్వడానికి నిర్ణయం జరిగింది... మిగతా బహుమతుల నిర్ణయం కూడా అప్పుడే ముగించాం...

శివరాంను పిల్చి ఆ ఆరు కథలకు బొమ్మలు వేయమన్నాను... రేపు మధ్యాహ్నాని కల్లా యివ్వాలని చెప్పాను... బొమ్మలు బాగా వుండాలని మరీ మరీ చెప్పాను... ‘ఓవర్‌టైం’

ఎవర్ని?!



కూడా చేయమన్నాను.

బహుమతులు పొందిన రచయిత, రచయిత్రులకు వుత్తరాలు తయారు చేశాడు శ్రీహరి... తమ ఫోటోలను, జీవిత వివరాలను వెంటనే పంపమని రాశాం..." కంగ్రాటులేషన్స్ ... మెనీ గ్రాడ్స్" యివ్వమని చెప్పాను శ్రీహరికి...

ఈ ఏడు బహుమతులు 'ఫంక్షన్' ఏర్పాటు చేసి ఆహూతుల సమక్షంలో యివ్వబడతాయని, పై వూళ్ళ నుండి వచ్చే బహుమతి గ్రహీతలకు రాను పోను ఛార్జీలు, వసతి ఏర్పాటు చేయబడతాయని కూడా తెలిపాం...

దీపను అప్పుడైనా చూడొచ్చుగా...! ఏలా వుంటుందో! ఏమో!! అప్పుడు మధ్యాహ్నం మూడయింది... కిటికీ ద్వారా వేడిగాలి రివ్వున వస్తోంది... కిటికీ మూస్తే 'ఉక్క'తో చచ్చిపోవాలి... గాలి ఆడదు...

మళ్ళీ ఫోను మోగింది... ఎవరో రచయిత్రి తన సీరియల్ నవల గురించి అడుగుతోంది... ఇంతలో 'ఫోన్' ... "డిస్కనెక్ట్" అయింది... శుభం....

* * *

శివరాం బాగా వేశాడు బొమ్మల్ని... కథలకు తగ్గట్టు... బహుమతి పొందిన రచయిత రచయిత్రుల నుండి ఫోటోలు, జీవిత వివరాలు వచ్చాయి... ఒక్క 'దీప' నుండి మాత్రం రాలేదు...

నాకెంతో నిరాశ కలిగింది...

వెంటనే ఫోటో, జీవిత వివరాలు పంపమని మరో వుత్తరం రాశాను... 'లోకల్' కాబట్టి రెండు రోజుల్లో వచ్చేయొచ్చు మరి...

ఆ రెండు రోజులు... వారం రోజులు గడిచి పోయాయి...


జన్మదిన సంచికలో మొదటి బహుమతి పొందిన కథ "కన్నీటి విలువ" రచయిత్రి ఫోటో, వివరాలు లేకుండానే ప్రచురణ జరిగిపోయింది...

'కన్నీటి విలువ' ను పాఠకులు బాగా 'రిసీవ్' చేసుకున్నారు... అంత మంచి కథను రాసిన రచయిత్రి ఫోటో, వివరాలు ఎందుకు ప్రచురించ లేదని ఎన్నో వుత్తరాలు వచ్చాయి... 'ఫోన్ కాల్స్' వచ్చాయి...

అంత మంచి కథను ఎన్నుకున్న నాకు తృప్తిగా వుంది... మార్కెట్లో మా పత్రిక విలువ మరింత పెరిగి పోయింది...

నేను ఆమెను ఎలాగైనా చూడాలి అనిపించింది... వెంటనే వచ్చి కలవమని వుత్తరం రాశాను... నాలోని 'ఇగో'ని చంపుకుని... ఆమె రాలేదు...

సందేహం







ఓ ఇంటి ముందు 'సంగీత విద్వాంసుడు' అనే బోర్డు వుంది.

"మీారెప్పుడూసంగీతం పాడగా వినలేదు" అడిగాడు పక్కింటి పాపారావు.

"మీాకు తెలీదా, మా ఆవిడ పేరు సంగీత; నా పేరు విద్వాంసుడు" చెప్పాడతను.

— పి. జగదీష్ బాబు
(విశాఖపట్నం)

బహుమతిని స్వీకరించడానికి పత్రిక వారు ఏర్పాటు చేసిన 'ఫంక్షను' కు రాకపోతుందా! ఆమెను చూడ లేక పోతానా!!!

పత్రికా కార్యాలయపు ఆవరణలోనే ఫంక్షను ఏర్పాటు చేశారు... ఆహ్వానితులతో కిటకిటలాడి పోతోంది... ఎంతో మంది రచయితలు, రచయిత్రులు వచ్చారు... నాకు చాల మంది కొత్త వారితో పరిచయం కల్గింది... వాతావరణం ఆహ్లాదకరంగా, రంగుల పండువుగా వుంది... నా చూపంతా 'దీప' మీదే! ఇంత మంది జనంలో ఎక్కడుందో! ఏమో!! ఓ సారి కనపడితే బావుణ్ణు...

'ఫంక్షను' ప్రారంభమయింది... అనుకున్నట్లే మినిష్టరుగారు రాలేక పోయారు... మా సంస్థ అధిపతిగారే అధ్యక్ష స్థానంలో కూచున్నారు...

నా ప్రసంగం మొదలెట్టాను... దాదాపు ఎనిమిది వేల కథ లొచ్చాయని, వాటిని కూలంకషంగా పరిశీలించా క ఈ వుత్తమ బహుమతులు నిర్ణయించడానికి ఎంతో శ్రమించాల్సి వచ్చిందని ... ఈ ఏడు రాసి వున్నా వాసి తక్కువని తెలిపాను..." బహుమతులు పొందిన రచయితలు, రచయిత్రులు 'డయాస్' మీదకు వచ్చి అధ్యక్షుని ద్వారా చెక్కులను స్వీకరించాలని మనవి చేశాను...

మొదటి బహుమతి... "కన్నీటి విలువ" రచయిత్రి "దీప..." చప్పట్లు మారు మ్రోగాయి...

ఎంతో ఆతృతగా వుంది... అధ్యక్షుల వారు బహుమతి యివ్వడానికి ఉత్సాహంతో నిలబడి వున్నారు...

ఇంకోసారి ఆమె పేరు 'అనౌన్స్' చేశాను.

ఎవరూ ముందుకు రాలేదు... జనంలో గుసగుసలు... మరో మూడు నిముషాలు గడిచాయి...

మిగతా బహుమతులు వరుసగా అందచేశారు అధ్యక్షులు...


నా కెందుకో మనస్సంతా దిగులుగా వుంది... ఎందుకిలా జరుగు తోంది!...

'ఫంక్షను' అయిపోయింది...

బహుమతులకోసం ఎగబడి, గొప్పలు చెప్పుకుంటూ, సన్మానాలు చేయించు కుంటున్న ఎంతో మంది రచయిత్రులున్న ఈ కాలంలో ఈ 'దీప' ఎందుకు మరుగున వుంటోంది...! దీని వెనుక ఏదైనా అంతు పట్టని రహస్యం గాని ఏమైనా ఉందా!

ఓ నిర్ణయానికి వచ్చేశాను...

నా కారు శ్రీనివాస నగర్




''ఏ రా మ ధ గా ? ఆ
...తున్నాయన చిటికలు వేస్తూ
... ఊపుకూంటాడేమిటి!''
...గాడు విజయ్.

''వాళ్ళది సంగీత విద్వాంసుల వంశం. ఈయనకి సంగీతం అబ్బలేదు, కానీ చిటికెలు వేయడం తల వూపడం మాత్రం వ చ్చింది.''

—ఎమ్.ఎ.ఎస్.రావు (బొబ్బిలి)

...ధ్యాసు కెళ్ళింది...
'దీప' చిరునామా కనుక్కోవ
...లో పెద్ద యిబ్బంది పడలేదు...
ఆ యిల్లు ఎంతో
...సనాతనంగా వుంది...
...కారు, రోడ్డు ప్రక్కగా
...ర్క్' చేశాను...
గేటు దగ్గర నిలబడి చప్పుడు
...ను...
తలుపు తీసుకుని ఓ యువ
...కు వచ్చి ఏం కావాలన్నట్లు
...శాడు... నాగుంచి చెప్పాను...
''రండి... రండి...'' అంటూ
...రంగా, హృదయ పూర్వకంగా
...కి ఆహ్వానించాడు. డ్రాయింగ్
...ం... ప్రతి వస్తువూ శుభ్రంగా
...బడి వుంది... ఓ మూల 'గ్లాసు
...మారా'లో ఎన్నో పుస్తకాలు
...న్నాయి... 'రిఫెరెన్సు' బుక్స్‌లా
...న్నాయి...
''కాఫీ పుచ్చు కుంటారా!''
''కొంచెం మంచి నీళ్ళివ్వండి
...పు...''
'జగ్'లో 'ఐస్ వాటర్'
...ప్పుడు అతను... గ్లాసులోకి వ
...డు... నీళ్ళు మరీ చల్లగా
...న్నాయి... గొంతు పట్టేసింది...
...పాయ్' మీద అలానే
...చేసాను...
''చెప్పండి సార్?'' అంటూ
...కెదురుగా సోఫాలో
...కున్నాడు ఆ యువకుడు.

'దీప' ని పిలవమంటే ఎలా వుంటుందో! ఏమో!!! ఎలా మొదలెట్టాలో!

''దీప రాసిన 'కన్నీటి విలువ' కు మొదటి బహుమతి వచ్చింది... ఈ వేళ వుదయం జరిగిన 'ఫంక్షన్' లో ఆమెకు బహుమతి మొత్తాన్ని అంద చేయాలను కున్నాం... ఈ సంగతి ఆమెకు ముందుగా వుత్తరం ద్వారా తెలియ జేయడం జరిగింది కూడాను... ఆమె గారు రాలేదు... ఆ చెక్కును అంద జేసి, అంత మంచి కథను రాసిందానికి అభినందిచాలని వచ్చాను...''

''సంతోషం సార్? మీరే పని కట్టుకు వచ్చారంటే...''

''అందులో ఏముందండీ... మీరోసారి దీపను...''

లోపలి గదిలో గాజుల చప్పుడయింది...

''ఎక్స్‌క్యూజ్‌మీ'' అంటూ ఆ యువకుడు లోనికి వెళ్ళాడు...

నాకెంతో ఆతృతగా వుంది... ఆమెను చూడాలి... ఆమెను అభినందించాలి...

ఇంకో రెండు నిమిషాలు గడిచాయి...

అలవోకగా 'టీపాయ్' మీదున్న ''ఫొటో ఆల్బమ్'' ను అందుకున్నాను. ఆల్బమ్ అట్టతిప్పాను...

''టుమై డియర్ దీపా...''

రెండేళ్ళ వయసులో ఓ చిన్నబుల్లి అమ్మాయి... బొద్దుగా, అమాయకంగా తెల్లటి కుందేల్లా...?

పదేళ్ళ వయసులో తల్లిదండ్రుల మధ్య నిలబడి చిలిపిగా... నవ్వుతూ మోహనత్వాన్ని మొహరిస్తూ...??

పదిహేనేళ్ళ వయసులో ముగ్ధమందారంలా, వెన్నెలకే వెలుగొచ్చే, జాబిలి సొనలా... ఓ మల్లె పందిరి కానుకుని నిలబడి నిలబడటంలో వయ్యారం వుంది...

టేబిల్ మీదవాలి, బుగ్గన చేయొట్టుకుని ఏదో ఆలోచిస్తూ శూన్యం లోనికి చూస్తూన్నట్లు... ఆ చేతిలో కల ంవూహలకు ప్రాణం పోసేలా...??

ఎంత అద్భుతంగా వున్నాయి ఆ ఫోటోలు...

తన్మయత్వంతో 'ఆల్బమ్' చూస్తున్నాను... దీప సాహిత్యంలో సరస్వతే కాదు... అందంలో రతీదేవి కూడాను... గుండెల్లో అదోరకమైన పవిత్రమైన అనుభూతి... అశ్లీలానికి చోటు లేదు మరి...

మళ్ళీ గాజులు చప్పుడు... తలెత్తి చూశాను... ఎవరూ లేరక్కడ...! ఏమిటి! ఇంకా రాలేదు... ఎందుకని! మనిషికి యింత అహంభావమని అసహనంగా ఆల్బమ్ పేజీ తిప్పాను...

బ్రహ్మాండం ఒక్కసారిగా బద్దలయింది... నాలో రక్తం యింకిపోయింది... గుండె పొరల్లో గునపాలపోట్లు...

''దీప... దీప... దీప...''


ముగ్ధ మోహన మూర్తి... ఒంటినిండా పూలమాలలు... ప్రశాంతంగా నిద్దరోతున్నట్లు... పంచభూతాల్లో కలిసి పోయిన సాహితీ మూర్తి.... నేను ఊహించేదేమిటి! జరిగిందేమిటి!!

సాహితీ ప్రపంచంలో ధ్రువ తారగా వెలగాల్సిన ఈ దీప, కొడిగట్టిన ... నైనా చూసుకునే అదృష్టం నాకు లేక పోయింది... అహంభావిగా వూహించుకున్నానే గాని ఆమె మరణాన్ని గురించి తెలుసుకో లేకపోయాను...

ఆమె సాహితీలత... ఎన్నో పూవులు పూయాలి... సౌరభాలు వెదజల్లాలి... సాహిత్య వనంలో ఆమె హరిచందనం... అల ఎండిరాలి పోయింది... సౌరభాలు మాత్రమే మిగిలాయి...

ఆమె గురించి నేను ఎంతో ఆశపడ్డాను... గొప్ప రచయిత్రిగా మలచాలను కున్నాను...

పెళ్ళెప్పుడు!



ఓడిపోయాను...

"కీర్తిని సంపాదించ వలసిన రచయిత్రి కీర్తినే శేషంగా మిగిల్చిన దురదృష్ట వంతురాలు... ఈమె మరణమే నిజమైతే ఆమె పేరు మీదుగా కథలన్నీ రాస్తున్న దెవరు!" అంటూ నా గుండె గొంతుకకు అడ్డం పడి మాట అస్పష్టంఅయింది.

"దీప సాహితీ సరస్వతి మాస్టారూ? మూడేళ్ళ క్రితం 'కాన్సర్' తో పోయింది... ప్రతిక్షణమూ తన భావాలకు రూపాన్ని యివ్వాలని, బ్రతుక్కూ, చావుకు మధ్యవున్న సంధ్య కాలంలో ఎంతో తపన పడింది మాస్టారూ? మా ఓదార్పు అవసరం లేకుండానే తన సాహిత్య సృష్టిలో తన్నుతాను ఓదార్చుకుంది... మృత్యువు సరిహద్దుల్లో నిలబడి తను రాసిన ప్రతి వాక్యమూ... ఓ జీవిత సత్యము మాస్టారూ...? చెల్లిగా నేను కాపాడుకోలేక పోయాను... రచయిత్రిగా సాహితీ ప్రపంచానికి పరిచయం చేస్తున్నాను... ఆమె రాసిన రచనలన్నీ మీకు పంపుతున్నా మాస్టారూ? అంతే...?" అంటూ ఆ యువకుడు నాచేతుల్ని మృదువుగా స్పృశిస్తునాడు...

అతడికి నా ఓ దార్పు కావాలి... భుజంమీద చేయి వేశాను. జీవితాన్ని అందమైన కథలుగా మార్చకలిగిన ఆమె జీవితమే నాకు ఓ కథలా దర్శనమిచ్చింది...

దీప ఫోటో నా కన్నీటి బొట్లు తో తడిసిపోయింది... *

# ఆంధ్రభూమిలో కథలు ముందుగానే చదివే అవకాశం!

# పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక ప్రారంభం నుంచి పాఠకుల అభిప్రాయా లకు ఇస్తున్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే.

పాఠకులకు కొత్తగా ఇప్పుడు ఒక ఆకర్షణీయమైన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. కథలు చదవడంలో ఆసక్తి వున్న పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఆంధ్రభూమి కార్యాలయానికి రోజూ ఎన్నో కథలు వస్తూ వుంటాయి. ఈ కథల నన్నింటినీ పరిశీలించి ఎన్నిక చేసే అవకాశాన్ని పాఠకులకే ఇవ్వాలని సంకల్పించా ము. ఈ ఎన్నికలో స్త్రీ,పురుషులు ఎవరయినా పాల్గొనవచ్చు.

కథలు చదవడానికి మీకు వుండాల్సిన యోగ్యతల్లా ఆసక్తి. అంతే! ఎడిటర్ పర్యవేక్షణ ఎలాగూ వుంటుంది గనక, కథలు సెలెక్ట్ చెయ్యడం కూడా తేలికే!

హైదరాబాదులోని పాఠకులే కాదు, ఏ ప్రాంతం వారయినా ఈ ఎన్నికలో పాల్గొనవచ్చు. పొరుగూరు నుంచి వచ్చేవారికి దారి ఖర్చులు మేమే భరిస్తూ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము.

మీ అభిమాన పత్రిక ఆంధ్రభూమిలో కథలు ఎన్నిక చెయ్యాలనే సరదా మీకుంటే మేము పిలిచినప్పుడు రావలసి వుంటుంది.

మీ అంగీకారాన్ని తెలియచేస్తూ పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి వివరాలు, అడ్రసు రాసి వెంటనే పంపించండి.

కవరుమీద అడ్రసు ఎడిటర్, స్టోరీ డిపార్ట్‌మెంట్,
ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక
36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ – 500 003 అని వ్రాయండి.